





నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

శుక్రవారం 30 మే 2025


# మూడు నెలల రేషన్ .. ఒకేసారి

- రేషన్ కార్డు లబ్ధిదారులకు కేంద్రం శుభవార్త
- జూన్లో రేషన్ బియ్యం పంపిణీకి ఏర్పాట్లు
- విలువ సామర్థ్యంపై అధికారుల్లో ఆందోళన

మిగతా 5లో



# సన్న వడ్లకు బోనస్

## - రైతులకు వరం

## : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



మిగతా 8లో

# ఐఐటీలో ఘనంగా అంతర్జాతీయ సాంస్కృతిక వారోత్సవాలు



: పుంగ్ చోలమ్ నృత్యం, ట్రెడిషనల్ మాస్కుల ప్రదర్శన, సంగీత కచేరితో విద్యార్థులకు మధుర అనుభవం

మిగతా 7లో

# పచ్చిరొట్టె విత్తనాల ధరలపై ఆవేద

- విత్తనాల అధిక ధరలు, పరిమిత పంపిణీపై రైతుల ఆగ్రహం



మిగతా 4లో

## సదాశివపేట టిఫిన్ సెంటర్‌లో

# హైజీన్ లేకపోవడంపై ప్రజల ఆగ్రహం

## "ఫుడ్ సేఫ్టీ అధికారులు ఎక్కడ?" అంటూ ప్రశ్నల వర్షం



సదాశివపేట,మేజర్ న్యూస్....సదాశివపేట పట్టణంలో రోడ్డు పక్కన పనిచేస్తున్న ఓ టిఫిన్ సెంటర్ హైజీన్ ప్రమాణాలను పాటించకపోవడం స్థానిక ప్రజలను తీవ్రంగా కలిచివేసింది. టిఫిన్ సెంటర్ నిర్వాహకుడు ప్లేట్లను నీటితో కడగకుండా, కేవలం ఒక గుడ్డతో తుడిచి మళ్లీ వాడతాడని ఓ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. కరోనా వైరస్ వంటి ఆరోగ్యానికి ముప్పు కలిగించే వ్యాధులు మరోసారి చుట్టుముట్టే పరిస్థితుల్లో, ఇటువంటి నిర్లక్ష్యంగా ఆహారాన్ని సరఫరా చేయడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు."ప్రజల ఆరోగ్యం పట్ల ఇంత నిర్లక్ష్యం చూపడమేంటి? ఇది కేవలం అపరిశుభ్రతే కాదు, నేరం" అని ఒక వృద్ధుడు మండిపడ్డారు. "ఫుడ్ సేఫ్టీ అధికారులు ఎక్కడ? ఇటువంటి కేంద్రాలను పరిశీలించడం వాళ్ల బాధ్యత కాదా?" అంటూ మరొకరు ప్రశ్నించారు.ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉన్న అధికారుల నిర్లక్ష్యంతో ఇలాంటి హానికర పరిస్థితులు ఎదురవుతున్నాయని వారు ఆరోపిస్తున్నారు. టిఫిన్ సెంటర్‌లను తక్షణమే తనిఖీ చేసి, హైజీన్ ప్రమాణాలు పాటించని కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.పట్టణంలో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు. అధికారుల జోక్యం లేకపోతే, ఈ బేధాలు మరింత పెరుగుతాయని హెచ్చరిస్తున్నారు.ప్రజల ప్రశ్నకు అధికారుల సమాధానం ఏంటి?ఈ ఘటనపై ఇప్పటివరకు అధికారుల స్పందన రాకపోవడంతో, వారి ప్రవర్తనపై విమర్శలు ముమ్మరమవుతున్నాయి. ప్రజలు ఇప్పుడు ఫుడ్ సేఫ్టీ శాఖ తక్షణ చర్యలు తీసుకోవాలని, అవసరమైతే టిఫిన్ సెంటర్‌ను మూసివేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# వీఆర్వో అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన

సంగారెడ్డి కలెక్టరేట్ మేజర్ న్యూస్....సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం వీఆర్వో (గ్రామ పాలన అధికారి) అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. గత 25వ తేదీన నిర్వహించిన వీఆర్వో పరీక్షకు హాజరైన అభ్యర్థుల్లో ఎంపికైన వారి డాక్యుమెంట్లను అధికారులు బుధవారం సవివరంగా పరిశీలించారుఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్ఓ) పద్మజారాణి స్వయంగా పాల్గొని అభ్యర్థులతో మాట్లాడారు. అన్ని ప్రమాణాలకు అనుగుణంగా ఉండే అభ్యర్థులను షార్ట్‌లిస్ట్ చేయనున్నట్లు ఆమె తెలిపారు. సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియ పూర్తైన వెంటనే ఎంపికైన వారికి గ్రామ పాలన అధికారుల నియామక ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు చెప్పారు.అభ్యర్థుల విద్యార్హతలు, కుల, ఆదాయ, నివాస వంటి ముఖ్యమైన డాక్యుమెంట్లను అధికారులు సుదీర్ఘంగా పరిశీలించారు. కార్యక్రమం



కొనసాగుతున్న నేపథ్యంలో అభ్యర్థుల్లో ఉత్సాహం కనిపించింది.

## కనకదుర్గమ్మ ఆలయానికి రూ.లక్ష విరాళం అందజేత

### : ప్రముఖ వ్యాపార వేత్త ఇనకొండ చంద్రా రెడ్డి

మర్కుక్ మేజర్ న్యూస్: మండల పరిధిలోని పాములపర్తి గ్రామంలో ముదిరాజుల సంఘం ఆద్వర్యంలో కనకదుర్గమ్మ ఆలయాన్ని నూతనంగా నిర్మించారు.ఆలయ అభివృద్ధికి ప్రముఖ వ్యాపార వేత్త ఇనకొండ చంద్రా రెడ్డి, వారి కూతురు ప్రణీత రెడ్డిలు గురువారం ఆలయ నిర్వహకులకు రూ.లక్ష విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మ్యాకల కనకయ్య ముదిరాజ్,మహేష్,సుధాకర్ , రాజు,లక్ష్మణ్ ,తదితరులున్నారు.



# గోవధశాలలను మూసివేయాలి

## -గోరక్ష చట్టాలను అమలు చెయ్యాలి : తాసిల్దార్ కు వినతి పత్రం అందజేత



అమీన్ పూర్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలో చట్టవిరుద్ధంగా కొనసాగుతున్న గోవదశాలను తక్షణమే మూసివేయాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యకారిణి ఆర్ వి ఎస్ రవి డిమాండ్ చేశారు. గురువారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో పటాన్చెరు, రామచంద్రపురం, అమీన్పూర్ తాసిల్దార్లకు, అమీన్పూర్ ఇన్స్పెక్టర్ నరేష్ కు వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రానున్న బక్రీద్ సందర్భంగా హైదరాబాదుకు అక్రమంగా లక్షల గోమాతలను తరలిస్తున్నారన్నారు. అక్రమంగా గోవులను తరలించి గోవధ చేస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రంలో గుర్తింపు పొందిన గోశాలలకు ప్రభుత్వం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. గోవధ నిషేధ చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం సక్రమంగా అమలు చేయాలని ఆయన కోరారు. ఆయనతోపాటు ప్రఖండ కార్యకారిని రామచంద్రుడు, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు జగన్ రెడ్డి, అమీన్పూర్ బిజెపి నాయకుడు కొండ లక్ష్మణ్ గుప్తా, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నిజాంపేట పలు గ్రామాలలో కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీల ఎన్నిక



రామాయపేట మేజర్ న్యూస్ : :నిజాంపేట మండలంలోని పలు గ్రామాలలో గురువారం కాంగ్రెస్ నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ మేరకు వెంకటాపూర్ (కె)గ్రామానికి సంబంధించి కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడిగా ఏయ్ కాసరాజేశం,ఎన్నుకున్నారు.అలాగే బచ్చురాజుపల్లి గ్రామానికి సంబంధించి గ్రామ అధ్యక్షుడిగాబోడపట్లస్వామి,ఉపాధ్యక్షుడిగా సుంచు స్వామి,నుఎన్నుకున్నారు. నార్ల పూర్ గ్రామానికి సంబంధించి కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడిగా బోయిని నాగరాజు,ఉపాధ్యక్షుడిగా గోధురి శ్రీశైలం,తో కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నామన్నారు. మాపై నమ్మకం నుంచి గ్రామ అధ్యక్షుని ఎన్నుకున్న వారికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగేగ్రామ అధ్యక్ష ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే రోహిత్ రావుకు మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అమరసేనారెడ్డి,మాజీ ఉప సర్పంచ్ శేఖర్,మధు సూదన్ రెడ్డి,భాస్కర్ గౌడ్, నీలం బాబు, బత్తుల ప్రవీణ్,ముత్యాల ప్రవీణ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం

### – ఐసిఏఆర్ శాస్త్రవేత్తలు పర్యటించి రైతులకు శిక్షణ కార్యక్రమాలు

గజ్వేల్, మేజర్ న్యూస్ : గజ్వేల్ మండలంలోని అహ్మదిపూర్, శేరిపల్లి, దాతర్ పల్లిలలో వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా వివిధ ఐసిఏఆర్ శాస్త్రవేత్తలు పర్యటించి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులకు నేల యొక్క ఆరోగ్యం, మట్టి నమూనా సేకరణ, మట్టి పరీక్షల వలన కలిగే లాభాలు వివరించడం జరిగింది. అలాగే వరి, మొక్కజొన్న, ప్రత్తి పంటలలో అధిక దిగుబడినిచ్చే రకాలను సూచించడం జరిగింది. సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులు, సమగ్ర సస్యరక్షణ పద్ధతుల ద్వారా రైతులకు కలిగే లాభాల గురించి చెప్పడం జరిగింది. అలాగే ప్రకృతి, సేంద్రియ వ్యవసాయ పద్ధతుల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రైతులకు ఎఫ్ పి ఓ స్థాపన వల్ల కలిగే లాభాలు, ఎం కిసాన్ యాప్



ద్వారా వాతావరణ సూచనలను పొందవచ్చని తెలియజేయడం జరిగింది. అలాగే వరి, ప్రత్తి, మొక్కజొన్నలు వాడే వివిధ యంత్రాలు, డ్రోన్ల ఉపయోగం వలన కలిగే లాభాల పైన రైతులకు అవగాహన నిర్వహించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ పథకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం తునికి శాస్త్రవేత్తలు, సి ఆర్ ఐ డి ఏ శాస్త్రవేత్తలు, ఎంఏఏఆర్ఎం శాస్త్రవేత్తలు, స్థానిక ఏ డి ఏ, గజ్వేల్ మండల ఏవో, ఏఈఓలు, రైతులు పాల్గొనడం జరిగింది.


## సీఎం సహాయనిధి చెక్కులు అందజేత



మర్కుకు మేజర్ న్యూస్: మండల0 లోని ఇప్పలగూడెం గ్రామానికి చెందిన కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ చెక్కులను గురువారం మర్కుకు మండల బి ఆర్ ఎస్ పార్టీ యూత్ ఆధ్యక్షుడు భాస్కర్ రెడ్డి కోడూరి కరుణాకర్ రెడ్డితో కలిసి చెక్కులను కోడూరి చంద్రకళ కు 54,000/-, నాయిని గొండ స్వామి కి 60,000/- సోక్కుల కేశవరెడ్డి 24,000 రూపాయల చెక్కులను ముఖ్యమంత్రి సహాయనిధి నుండి వచ్చిన చెక్కుల ను వారికి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మహేందర్ రెడ్డి పాల్గొనడం జరిగింది.

## ప్రమాదవశాత్తూ ట్రాక్టర్ పై నుండి పడి బాలుడు మృతి



నికాస్

మిరుదొడ్డి, మేజర్ న్యూస్: ప్రమాదవశత్తు ట్రాక్టర్ పై నుండి పడి 5 సంవత్సరాల బాలుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని అల్వాల గ్రామంలో నెలకొంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం రోజున ఉదయం 08:00 గం ల సమయంలో అల్వాల గ్రామ వాసి అయిన బీడ కనకయ్య అల్వాల గ్రామ శివారులో కౌలుకు తీసుకున్న భూమిని రూటవేటర్ తో దున్నడానికి తన బందువుల ట్రాక్టర్ తీసుకొని, అక్కడ భూమిని దున్నుతుండగా తన రెండవ కుమారుడు నికాస్ 5 సంవత్సరాలు ట్రాక్టర్ ఎక్కుతానని ఎక్కుతాను అని మారం చేయడం తో తల్లి అతనిని ట్రాక్టర్ పైన కూర్చుండ బెట్టింది, కనకయ్య అట్టి ట్రాక్టర్ ను అజాగ్రత్తగా నడపడం వలన అతని కొడుకు ట్రాక్టర్ పైనుండి జారీ రూటవేటర్ కింద పడి అందులో ఇరుక్కుపోయి రక్త గాయాలతో అక్కడికక్కడే చనిపోవడం జరిగిందన్నారు. మృతుని తల్లి బీడ లావణ్య ఫిర్యాదు మేరకు స్థానిక పోలీస్ వారు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.

## ఆయుష్ ఆధ్వర్యంలో పిల్లలకు యోగ శిక్షణ

రామాయంపేట మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రభుత్వ ఆయుష్ శాఖ ఆదేశానుసారం నిర్వహిస్తున్న యోగ కార్యక్రమాల్లో భాగంగా గురువారం నాడు పిల్లలకు ఉ





చితంగా యోగ శిక్షణ అందించారు. ఈ సందర్భంగా శిక్షకులు మద్దెల భరత్ ఆధ్వర్యంలో పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో యోగ ప్రోటోకాల్ ప్రకారం ప్రార్థన, ధ్యానం, ప్రాణాయామము మరియు ఆసనాలపై శిక్షణను ఇచ్చారు.

## ఐటి పార్క్ ల్యాండ్ విజిట్ - రైతులతో మాట్లాడుతున్న ఆర్డిఓ

## - 157 ఎకరాల భూమిలో సర్వే షురూ

గుమ్మడిదల మేజర్ న్యూస్ : గుమ్మడిదల మండల కేంద్రంలోని సర్వే నంబర్ 109 లోని 157 ఎకరాల భూమిలో ఇండస్ట్రియల్ ఐటీ పార్కు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం రైతుల నుండి భూములను స్వీకరిస్తుంది.. కాబట్టి





గురువారం సంగారెడ్డి ఆర్ డి ఓ రైతులతో మాట్లాడి రైతులకు అన్యాయం జరగకుండా చూస్తానని తెలిపారు.. 157 ఎకరాల భూమిలో ఇండస్ట్రియల్ ఐటీ పార్కు ఏర్పాటు కాబోతుంది కాబట్టి అందరి రైతులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటున్నాం అని ఆయన తెలిపారు..మార్కెట్ వ్యాల్యూ ప్రకారంగా రైతులకు పరిహారం అందిస్తామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ పరమేష్, సర్వేయర్ యాదయ్య, రైతులు, నాయకులు పాల్గొన్నారు.

## మోయలేని భారాలతో పంచాయతీ కార్యదర్శుల ఇబ్బందులు

**- నిధులు లేక సొంత డబ్బులతో గ్రామాలను నడుపుతున్న వైనం - ప్రజా ప్రతినిధులు లేరు ప్రత్యేక అధికారులు పట్టించుకోరు**

**- ఆర్థిక ఇబ్బందుల్లో గ్రామపంచాయతీలు - అదనపు బారాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్యదర్శులు**

మద్దూర్/మేజర్ న్యూస్: మద్దూర్ మండల వ్యాప్తంగా గ్రామాలలో ప్రజా ప్రతినిధులు లేక ప్రత్యేక అధికారులు రాక తలకు మించిన భారాలతో పంచాయతీ కార్యదర్శులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి గ్రామ పంచాయతీలకు రావాల్సిన నిధులు రాకపోవడంతో గ్రామపంచాయతీల అభివృద్ధి మరమ్మత్తుల కోసం అప్పులు తీసుకువచ్చి గ్రామపంచాయతీలను నడుపుతున్నటువంటి పరిస్థితులు ఏర్పడ్డాయి. మండలంలోని కొండాపూర్, రెడ్యానాయక్ తండ, తోర్నాల, గాగిల్లాపూర్ గ్రామాలకు పంచాయతీ కార్యదర్శులను నియమించకపోవడంతో సదరు పంచాయతీ కార్యదర్శులకు అదనపు బాధ్యతలు అప్పగించడంతో ఆర్థికంగా అదనపు భారం మోయలేక పలువురు పంచాయతీ కార్యదర్శులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామపంచాయతీలలో నిధులు లేక అప్పులు తీసుకొచ్చి గ్రామపంచాయతీ ట్రాక్టర్ డీజిల్ పోసి తదితర మరమ్మత్తులకు సొంత ఖర్చులు పెట్టి గ్రామపంచాయతీలను నడపాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. దీనికి తోడుగా వివిధ శాఖల పనులు అప్పగించడంతో శారీరకంగా మానసికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఆయా శాఖల అధికారులు చేయవలసిన పనులను పంచాయతీ కార్యదర్శులకు అప్పగించడంతో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులతో పాటు పలు ప్రభుత్వ సంక్షేమ పథకాల బాధ్యతలు అప్పగించడంతో వాటిలో రాజకీయ జోక్యంతోటి ప్రజలకు సమాధానం చెప్పలేక అనేక ఇబ్బందులు పడుతున్నామని పలువురు పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 24 నెలల నుండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులు రాక మరింత భారం పెరిగి పంచాయతీ కార్యదర్శులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ పంచాయతీలకు రావాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులు నిలిచిపోయి ట్రాక్టర్ కు అవసరమైన డీజిల్ తో పాటు పల్లె ప్రకృతి వనాలు పారిశుద్ధ్య నిర్వహణ




డంపింగ్ యార్డులు స్మశాన వాటిక నిర్వహణ వాటర్ ట్యాంక్ క్లోరినేషన్ బాధ్యతలు పంచాయతీ కార్యదర్శులు నిర్వహిస్తున్నారు. గ్రామపంచాయతీ ఖాతాల్లో నిధుల కొరత ఏర్పడి జిపి కార్మికుల జీతాలు ఇవ్వలేక గ్రామాలలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడానికి గ్రామానికి కావాల్సిన నీటి సరఫరాకు మోటార్ పంపుసెట్ల మరమ్మత్తుల ఖర్చులకు ఆర్థిక ఇబ్బందులతో కార్యదర్శులు నానా ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల్లో వసూలు అయిన పనులు ఇతరత్రా ఆదాయం సాధారణ ఖర్చులకే సరిపోక ఏదైనా మరమ్మత్తులు అత్యవసర అవసరాలకు పంచాయతీ కార్యదర్శులు తమ జేబులో నుంచి ఖర్చులు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఇటు పాలకవర్గాలు లేక ప్రత్యేక అధికారులు పట్టించుకోకపోవడంతో పంచాయతీ కార్యదర్శులు అటు కుటుంబ సమస్యలతో ఇటు గ్రామ పంచాయతీల సమస్యల మధ్య నలిగిపోతున్నారు. అరకొర వసతుల మధ్య గ్రామ పంచాయతీల నడపాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమపై పని భారం తగ్గించే విధంగా చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## రైతులకు జనుము , జీలుగ విత్తనాలు పంపిణి చేసిన చైర్మన్లు

మునిపల్లి మేజర్ న్యూస్: మునిపల్లి మండలం లోని తాటిపల్లి గ్రామంలో గురువారం నాడు ఏఓ అనితా రెడ్డి ఆధ్వర్యంలో భూసారాన్ని పెంచే జనుము, జీలుగ విత్తనాలను రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ కచూర్ రావులు రైతులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పచ్చిరొట్టె వాడడం మూలానా భూమిలో పోషకాలు పెరిగి రోగాలు, తెగుళ్ళు తగ్గి దిగుబడి పెరిగి ఆర్థికంగా ఎదుగుటకు దోహదం పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాంరెడ్డి, మాజీ సర్పంచ్ అంజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సతీష్, ఏఎంసి డైరెక్టర్ మహిపాల్ , వట్పల్లి ఏఎంసి డైరెక్టర్ దిగంబర్ రావు , మాజీ ఎంపీటీసీ శంకరప్ప, యూత్ అధ్యక్షుడు వెంకట్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన కంఠారెడ్డి తిరుపతిరెడ్డి



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని బచ్చురాజ్ పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు నరేందర్,తండ్రి మంగ్య నాయక్, రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు నియోజకవర్గ ఇన్చార్జ్ కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, గురువారం నరేందర్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్లు అందేకొండల్ రెడ్డి,బాపురెడ్డి,మాజీ సర్పంచ్ అరుణ్ కుమార్,సంగు స్వామి,మాజీ ఎంపిటిసి బాల్ రెడ్డి,వెంకటస్వామి,యూత్ అధ్యక్షుడు మావురంరాజు, నాయకులు రాములు గౌడ్, రెడ్డి రవీందర్,రాజు,యాదగిరి, లక్ష్మీ నర్సింలు,శివ,నగేష్,ఎల్లం యాదవ్,వై.స్వామి,మైసయ్య, లింగం,ఆంజనేయులు, ఎల్లారెడ్డి,తాడెం మల్లేశం,రవి, తదితరులు పాల్గొన్నారు.

## నాగుసాని పల్లి ఉన్నత పాఠశాలలో కెరీర్ గైడెన్స్ కార్యక్రమం




పాపన్నపేట మేజర్ న్యూస్: మండల పరిధిలోని నాగుసాని పల్లి ఉన్నత పాఠశాలలో 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు రామ్ కిషన్ మాట్లాడుతూ పాస్ అయిన ప్రతి విద్యార్థి మీకు నచ్చిన కోర్స్ ని ఎంపిక చేసుకొని చదువు కొనసాగించాలని తెలిపారు. ముఖ్య అతిధులుగా విచ్చేసిన పాపన్నపేట ప్రభుత్వ కళాశాల లెక్చరర్ రమేష్,ప్రవీణ్ కుమార్ లు పదవ తరగతి తర్వాత వివిధ రకాల కోర్స్ లను విద్యార్థులకు వివరించి,విద్యార్థుల సామర్థ్యల ఆధారముగా,అలాగే తమ లక్ష్యాల కను గుణంగా కోర్స్ లను ఎంపిక చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు నజీరు-ద్దీన్,అశోక్ కుమార్,పదవ తరగతి విద్యార్థులు,వారి పేరెంట్స్ పాల్గొన్నారు. సమావేశం అనంతరం విద్యార్థుల కు టిసి మరియు బోన పైడ్లు. అందజేయడం జరిగింది.

## అవకాశం వస్తే పోటీకి సిద్ధం : ఎవరు ఈ పట్లోళ్ల బ్రదర్స్

కొండాపూర్ మేజర్ న్యూస్:- మండల పరిధిలోని మారేపల్లి గ్రామానికి చెందిన పట్లోళ్ల బ్రదర్స్ మనోజ్ రెడ్డి భాస్కర్ రెడ్డిలు రాజకీయంగా ఆర్థికంగా మంచి పట్టు ఉన్న నాయకులు గత స్థానిక సంస్థల ఎన్నికల్లో మారేపల్లి ఎంపీటీసీ జనరల్ రావడంతో పట్లోళ్ల మనోజ్ రెడ్డి ఎంపీటీసీగా కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి గెలిచి ఎంపీపీగా ఎన్నికయ్యారు. రాజకీయాలలో ఎప్పుడొచ్చామన్నది కాదు పదవి పొందేమా లేదన్నది ముఖ్యం శాశ్వత శత్రువులు శాశ్వత మిత్రులు రాజకీయాలలో ఉండరు కాబట్టి మనోజ్ రెడ్డి ఎంపీటీసీగా ఎన్నికై ఏకంగా ఎంపీపీ పదవినే చేపట్టడం అప్పట్లో రాజకీయంగా చర్చనీయంశంగా మారింది. మనోజ్ రెడ్డి ఎంపీపీగా ఐదు సంవత్సరాలు తన పదవీ కాలాన్ని పూర్తిచేసుకుని మండలంలోని సర్పంచులు ఎంపీటీసీల తో సన్నిహితంగా వెలిగి తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నరు. మనోజ్ రెడ్డి తమ్ముడు భాస్కర్ రెడ్డి అన్నకు వెన్నంటే ఉండి రాజకీయంగా తోడ్పాటు అందించారు. ప్రజలకు సేవ చేయడానికి రాజకీయ పదవుల్లో ఉంటే మరింత ఎక్కువ చేసే అవకాశం ఉంటుందని గ్రహించి ఈసారి జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ ఆదేశిస్తే పోటీ చేయడానికి ఆసక్తిగా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం వస్తే పోటీ చేయడానికి భాస్కర్ రెడ్డి ఆసక్తిగా ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డికి సన్నితంగా ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్న భాస్కర్ రెడ్డి తనకు ఏ అవకాశం ఇచ్చిన పార్టీ నిర్ణయాన్ని కట్టుబడి పనిచేస్తానని ఇప్పటికే తన సన్నిహితుల వద్ద చర్చించినట్లు సమాచారం. మనోజ్ రెడ్డి 1999 లోనే యూత్ కాంగ్రెస్ లో పని చేసిన అనుభవం ఉంది పట్లోళ్ల బ్రదర్స్ ఆర్థికంగా వ్యాపార పరంగా స్థిరపడిన వారు. ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే రాజకీయాల్లోకి వచ్చినట్లు ప్రజాప్రతినిధులుగా ఉంటే ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం ఉంటుందని వారి అభిప్రాయం త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ ఆదేశిస్తే పోటీకి సిద్ధంగా ఉన్నామని ప్రజలకు సేవ చేసే అవకాశం ఉంటుందని మాజీ ఎంపీపీ మనోజ్ రెడ్డి భాస్కర్ రెడ్డి ల అభిప్రాయం.

## ఐఐటీ, మెడికల్, జెఈఈ మెయిన్స్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు





సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : ఆకాష్ మెడికల్, ఐఐటీ, జెఈఈ మెయిన్ ఇన్స్టిట్యూట్ హైదరాబాద్ వారిచే భవిత విద్యార్థులకు అవగాహన సదస్సు. ఐపిఈ మార్చి -2025 టాపర్స్ కు ఆత్మీయ సత్కారం, స్థానిక సదాశివపేట పట్టణంలోని భవిత జూనియర్ కళాశాలలో గురువారం నాడు ఆకాష్ ఇనిస్ట్యూట్ హైదరాబాద్ వారిచే భవిత జూనియర్ కళాశాల విద్యార్థులకు ఐఐటీ, మెడికల్, జెఈఈ మెయిన్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మార్చిలో జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షలలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రశంసా పత్రం మెడల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆకాష్ ఇన్స్టిట్యూట్ అకాడమీకి డైరెక్టర్ శ్రీనివాస్, మెడికల్ సాయి ప్రకాష్, భాటినీ ప్రొఫెసర్ ప్రతీక్, సమీర్, వివేక్, భవిత కళాశాల ప్రిన్సిపల్ కరస్పాండెంట్ బాలరాజు, డైరెక్టర్లు మధుకర్ రెడ్డి, రాజు, అధ్యాపకులు రవి, వీరన్న చారి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలను అరికట్టే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలి

### : జిల్లా కలెక్టర్ మను చౌదరి

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లాలో నకిలి విత్తనాలు, ఎరువుల సరఫరా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆధికారులను జిల్లా కలెక్టర్ మనూ చౌదరి ఆదేశించారు.గురువారం రోజున ఐడిఓసి లోని సమావేశ మందిరంలో వ్యవసాయ, పోలీస్ శాఖల మరియు సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన టాస్క్ ఫోర్స్ సమావేశానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఋతుపవనాలు ముందస్తుగా రావడంతో రైతులు పొలాల సాగుపై



దృష్టి మర్లడంతో, రైతుల దృష్టిని మరల్చి ఎక్కువ దిగుబడి ఆశను చూపూతూ దళారులు, వ్యాపారులు నకిలి విత్తనాలను రైతులకు అట్టగట్టే ప్రయత్నం



చేస్తారని, ఆ విధంగా జరగకుండ జిల్లాలో టాస్కోర్స్ కమిటి పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. మండల స్థాయి టాస్కోర్స్ కమిటీలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షించడంతో పాటు ఆకస్మిక తనిఖీలను సైతం నిర్వహించాలని ఆదేశించారు. గతంలో జరిగిన సంఘటనలను గుర్తించి తిరిగి పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మండల స్థాయిలో డీలర్లతో సమావేశాలు నిర్వహించాలని, లైసెన్సుడు డీలర్ల వద్దే విత్తనాలు, ఎరువులను కొనుగోలు చేసేలా రైతువేదికలలో రైతులకు అవగాహనను కల్పించాలని సూచించారు. జిల్లాలోకి బయటి నుండి విత్తనాలు, ఎరువులు రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్, అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) అబ్దుల్ హమీద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాధిక, ఎడిఏలు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# పచ్చిరొట్టె విత్తనాల ధరలపై ఆవేదన

## - విత్తనాల అధిక ధరలు, పరిమిత పంపిణీపై రైతుల ఆగ్రహం

కంది మేజర్ న్యూస్....వచ్చే ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని రైతులు సాగు పనులకు సన్నద్ధమవుతున్నారు. ఈ క్రమంలో అవసరమైన పచ్చిరొట్టె విత్తనాల కోసం రైతులు తమ తమ మండలాల్లోని పిఏసి కేంద్రాలను ఆశ్రయిస్తున్నారు. కాగా, విత్తనాల కొరత, అధిక ధరల వల్ల రైతులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

కంది మండలంలోని ప్యాక్స్ కేంద్రంలో విత్తనాలు కొనుగోలు చేసేందుకు వచ్చిన రైతులు, గతంతో పోలిస్తే ఈ సంవత్సరం ధరలు రెండింతలు పెరిగాయని వాపోయారు. గత సంవత్సరంలో 30 కేజీల సంచి రూ.1100కి లభించగా, ఈ ఏడాది అదే సంచి రూ.2140కు విక్రయించడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఒక పాస్‌బుక్‌కు ఒక్క సంచి మాత్రమే విత్తనాలు ఇవ్వడాన్ని కూడా రైతులు తప్పుపడుతున్నారు. "ఒక్క సంచి విత్తనాలతో ఎలా సాగు చేయాలని?" అంటూ వారు ప్రశ్నిస్తున్నారు.రైతుల ఈ ఆవేదనకు ప్రభుత్వం వెంటనే స్పందించాలని, తగిన పరిమాణంలో విత్తనాలు అందుబాటులో ఉంచాలని, అలాగే ధరలను నియంత్రించి తక్కువ ధరకు




సరఫరా చేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. లేకపోతే సాగు ప్రణాళికలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని రైతులు హెచ్చరిస్తున్నారు.

## మాట తప్పని నైజాం - మడమ తిప్పని పాదం హరిశన్న

### సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హరీష్ రావు పాటల సీడీ ఆవిష్కరణ

కంది సూర్య మేజర్ న్యూస్....మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని రూపొందించిన పాటల సీడీని గురువారం సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పండుగ వాతావరణంలో ఆవిష్కరించారు. కోహీర్ పిఏసి చైర్మన్ స్రవంతీ అరవింద్ రెడ్డి ఆధ్వర్యంలో రూపొందించిన ఈ సీడీ ఆవిష్కరణ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూ:"హరీష్ రావు ప్రజలందరికీ అందుబాటులో ఉండే నాయకుడు. పిలిస్తే పలికే నాయకుడు, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే నాయకుడు. ఆయన పాటల సీడీ ఆవిష్కరణలో పాల్గొనడం ఎంతో గర్వంగా ఉంది" అన్నారు. సీడీ రూపొందించిన స్రవంతీ అరవింద్ రెడ్డికి



అభినందనలు తెలిపారు.ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ:.. "మాట తప్పని నైజాం, మడమ తిప్పని నాయకుడు హరీష్ రావు గారు. ఏ శాఖ ఇచ్చినా తనదైన ముద్ర వేసే నిబద్ధత ఆయన సొంతం. కాళేశ్వరం ప్రాజెక్టును విజయవంతంగా నడిపించి, అప్పటి గవర్నర్ నుండి 'కాళేశ్వర్ రావు' అన్న బిరుదు పొందిన ఘనత ఆయనదే," అన్నారు. ప్రజలకు భరోసా కల్పించే నాయకుడు హరీష్ రావు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి





పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ముఖ్యంగా:మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి, మాజీ టి ఎన్జీవో అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, శివరాజ్ పాటిల్, చింత గోపాల్, మందుల వరలక్ష్మి, ఆర్ వెంకటేశ్వర్లు, నర్సింలు, మాజీ కౌన్సిలర్లు, జహీరాబాద్ నియోజకవర్గం మండల పార్టీ అధ్యక్షులు నారాయణ, వెంకటేశం, సంజీవ రెడ్డి, నర్సింలు తదితరులు హాజరయ్యారు.

## శాస్త్రవేత్తలతో రైతులకు అవగాహనలి



రామయంపేట మేజర్ న్యూస్: నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో గురువారం రోజున కె వి కె కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నస్కల్ గ్రామ ఎఫ్ పి ఓ చైర్మన్ లక్ష్మా గౌడ్ అధ్యక్షతన వికాసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని రైతు వేదికలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐటిఆర్ఆర్ శాస్త్రవేత్తలు చిన్న బాబు నాయక్ హాజరైనారు. ఈ సందర్భంగా రైతుల ఉద్దేశించి మాట్లాడుతూ వరి పంటకు సస్యరక్షణ చర్యల గురించి రైతులకు వివరించారు. శాస్త్రవేత్త డాక్టర్ జాన్ దాస్ మాట్లాడుతూ వరిలో చేపట్టబోయే యాజమాన్య పద్ధతులపై రైతులకుతెలిపారు. శాస్త్రవేత్త డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ భారతదేశ రైతంగానికి వ్యవసాయ మంత్రిత్వ శాఖ అందిస్తున్న వివిధ స్కీములు పథకాల గురించి తెలియజేస్తూ, రైతు ఉత్పత్తి దారుల సంఘం నిర్వహించిన కార్యక్రమానికి హాజరైన రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి, ఏఈఓ శ్రీలత,%ఇ% ఎంపీపీ సిద్ధరాములు సీఈఓ సురేష్, దుబాసి సంజీవ్, లింగం గౌడ్, డి లింగం, మెట్టు వెంకట్, రాజు, ఎల్లారెడ్డి, ఎల్లయ్య, నారాయణ, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేటలో వరి ధాన్యం లారీ బోల్తా



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట గ్రామ శివారులో గల చిరుక వాగు వద్ద లోడుతో వెళ్తున్న వరి ధాన్యం లారీ బోల్తా పడిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. ఈ మేరకు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం TS 05 UE 4159 నెంబర్ గల లారీ రామాయంపేట ఓరైస్ మిల్లులో లోడై ఆంధ్రాకు వెళ్తున్న క్రమంలో నిజాంపేట గ్రామ శివారులో అదుపుతప్పి లారీ బోల్తాపడడంతో లారీ డ్రైవర్ చాకచక్యంతో భయపడడం జరిగింది.ఈ ప్రమాదంలో ఎవరికి ప్రాణహాని జరగలేదు. 765 డీజి రోడ్డు పనులలో భాగంగా నిర్మించిన కల్వర్టులు చిన్నగా ఉండడంతోనే తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపించారు.

## సన్న వడ్లకు బోనస్ - రైతులకు వరం

### : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి: సన్నా లకు బోనస్ రైతులకు వరం అని , గతం లో సన్నలకూ బోనస్ ఇవ్వలేదని, ప్రస్తుతం గతం కంటే భిన్నంగా ప్రభుత్వం సన్నలకు బోనస్ రూపంలో 1.72 కోట్ల రూపాయలు వెచ్చించి రైతులకు భారీ ఊరట కలిగించిందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు .జిల్లాలో రబి సీజన్ వడ్ల కొనుగోళ్ల వివరాలు గత మూడు సంవత్సరాలలో జరిగిన సేకరణలు మరియు చెల్లింపుల వివరాలు ఈ విధంగా వివరించారు: 2022-23:ధాన్యం సేకరణ: 78,824.660 మెట్రిక్ టన్నులుచెల్లింపులు: ₹129 కోట్లు లబ్ధిదారులు: 12,913 మంది రైతులు సన్నలకు బోనస్: జీరో,2023-24: ధాన్యం సేకరణ: 1,00,542.720 మెట్రిక్ టన్నులు చెల్లింపులు: ₹126 కోట్లు,లబ్ధిదారులు: 14,776 మంది రైతులు ,సన్నలకు బోనస్: జీరో,2024-25 ధాన్యం సేకరణ: 1,21,472.080 మెట్రిక్ టన్నులు చెల్లింపులు: ₹237 కోట్లు లబ్ధిదారులు: 19,166 మంది రైతులు, సన్నలకు అదనంగా బోనస్: ₹1.72 కోట్లు ఈ సంవత్సరం జిల్లాలో గత సంవత్సరాలతో పోలిస్తే అత్యధికంగా ధాన్యం సేకరించడమే కాకుండా, రైతులకు అధిక మొత్తంలో చెల్లింపులు జరిగాయని కలెక్టర్ వివరించారు.ముఖ్యంగా సన్నలకు బోనస్ చెల్లించడం జిల్లా చరిత్రలో ఒక ప్రధాన మైలురాయిగా నిలుస్తుందన్నారు.రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని స్పష్టం చేస్తూ, వడ్ల కొనుగోలు కేంద్రాల నిర్వహణ, తుది చెల్లింపుల వేగవంతత, మెట్రిక్ టన్నుల ప్రామాణిక సేకరణ వంటి అన్ని అంశాల్లో ప్రభుత్వం దృఢంగా వ్యవహరిస్తోందని తెలిపారు.

# కిసాన్ మేళాకు పకడ్బంది ఏర్పాట్లు చేయాలి : జిల్లా కలెక్టర్ మను చౌదరి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లాలో జూన్ 4 నుండి 6 వరకు మూడు రోజుల పాటు హుస్నాబాద్ లో జరగనున్న కిసాన్ మేళ కార్యక్రమం కొరకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ మనూ చౌదరి తెలిపారు.గురువారం ఐడి ఓసి లోని సమావేశ మందిరంలో కిసాన్ మేళ సమావేశ ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ లో నిర్వహించనున్న కిసాన్ మెళలో దాదాపు 130 స్టాల్స్ వరకు ఏర్పాటు చేయ నున్నందున, ప్రతి విభాగాన్ని పర్యవేక్షిస్తూ రైతులకు అవగాహన కల్పించడంతో పాటు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అధికారులను బృందాలుగా నియమించడం జరుగుతుందని తెలిపారు.స్టాల్ ఏర్పాటుకు ఎదైన సంస్థ హాజరు కావడం లేదని నిర్ధారణ జరిగితే వాటి స్థానంలో మరొకరిని నియమించడం జరుగుతుందని అన్నారు.కిసాన్ మేళాలో, నూతన వ్యవసాయ పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానం గురించి జిల్లాలోని అన్ని మండలాల రైతులకు అవగాహన కల్పిస్తూ కార్యక్రమానికి హాజరైయెట్లు చూడాలని అన్నారు. అవసరమైతే బస్సులు కూడా ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో నూతన విధానాల గురించి రైతులకు స్పష్టంగా స్టాల్స్ వద్ద అధికారులు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమానికి వచ్చేవారి కొరకు మహిళా సంఘాలతో పాటు, ఇతర ప్రైవేటు వారితో భోజనం, తాగునీటి ఏర్పాట్లు చేయాలని, మార్కెట్ కమిటీలో శానిటేషన్ పనులు చేపట్టడం తో పాటు విద్యుత్ అంతరాయం లేకుండా ముందుగానే సమీక్షించుకుని తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. అవసరమైన చోట అదనపు సిబ్బందిని నియమించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్, అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) అబ్దుల్ హమీద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాధిక మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మర్యాద పూర్వకంగా కలెక్టర్ ను కలిసిన నూతన గజ్వేల్ ఏసిపి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : గజ్వేల్ ఎసిపి గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన నర్సింలు గురువారం రోజున కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ యం. మను చౌదరి ను మర్యాదపూర్వకంగా కలసి పూల మొక్కను అందజేశారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపనలు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్ చేరు మేజర్ న్యూస్ : ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ గ్రామంలోని ఇషా బ్లూమ్స్ కాలనీలో 15 లక్షల రూపాయల %జూ=% నిధులతో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి,హాజరైన మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ అభ్యర్థి నీలం మధు, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ రవి, మాజీ ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీహరి, మాజీ వార్డు సభ్యులు, స్థానిక నాయకులు, కాలనీవాసులు.

# మూడు నెలల రేషన్ .. ఒకేసారి



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : వర్షాకాలంలో వరదలు, ప్రకృతి విపత్తుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు రేషన్ పంపిణీలో కీలక ఆదేశాలు జారీ చేసింది. జూన్, జులై, ఆగస్టు మూడు నెలలకు సంబంధించిన రేషన్ బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేయాలని పేర్కొంది. రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ నేపథ్యంలో మూడు మాసాల బియ్యాన్ని సమకూర్చుకునేందుకు పౌరసరఫరాలశాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. మిల్లింగ్ త్వరగా పూర్తి చేయాలని మిల్లర్లకు తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. ఒకే దశలో అందజేయాలన్న కేంద్రం ఆదేశాలతో సివిల్ సప్లై అధికారులు పరుగులు పెడుతున్నారు. వర్షాకాలంలో రేషన్ రవాణా ఇబ్బందికరంగా మారుతున్న పరిస్థితులలో, అన్ని రాష్ట్రాల్లో మూడు నెలల రేషన్ ఒకేసారి ఇవ్వాలని, వర్షాకాలం ముందే ఈ చర్య తీసుకుంటున్నట్లు మే 10న జారీ చేసిన ఉత్తర్వులలో సామాన్య ప్రజలకు కేంద్రం శుభవార్త 7 చెప్పింది.

**వర్షాకాలంలో వరదలు,**

- ప్రకృతి విపత్తుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు రేషన్ పంపిణీలో కీలక ఆదేశాలు జారీ చేసింది. జూన్, జూలై, ఆగస్టు మూడు నెలలకు సంబం దించిన రేషన్ బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేయాలని



పేర్కొంది. రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ నేపథ్యంలో మూ డు మాసాల బియ్యాన్ని సమకూర్చుకు నేందుకు పౌరసరఫరాల శాఖ అధికారు లు కసరత్తు చేస్తున్నారు. మిల్లింగ్ త్వరగా పూర్తి చేయాలని మిల్లర్లకు తెలంగాణ - ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. ఒకే దశలో అందజేయాలన్న కేంద్రం ఆదేశాలతో సివిల్ సప్లైస్ అధికారులు పరుగులు పెడుతున్నారు.వర్షాకాలంలో రేషన్ రవాణా ఇబ్బందికరంగా మారుతున్న పరిస్థితులలో, అన్ని రాష్ట్రాల్లో మూడు నెలల రేషన్ ఒకేసారి ఇవ్వాలని, వర్షా కాలం ముందే ఈ చర్య తీసుకుంటున్న ట్టు మే 10వ తారీకు జారీ చేసిన ఉత్తర్వు లలో పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల సివిల్స్‌పై అధికారులకు ఆహార ప్రజాపంపిణీ మంత్రిత్వ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాహుల్ సింగ్ ఈ మేరకు లేఖ రాసారు. మే 31వ తేదీలోగా లబ్ధిదారుల కు రేషన్ అందించాలని ఇందుకోసం ముందస్తుగా బియ్యం లిఫ్టింగ్ చేయాలని, ఎఫ్సీఐ గోడౌన్లలో తగినంత నిల్వలు ఉండేలా చూసుకోవాలని ఆయన పేర్కొ న్నారు. రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ లబ్ధిదారులకు ఇబ్బంది కలగకుండా రేషన్ పంపిణీ చేసే అవసర మైన చర్యలు తీసుకోవాలని ఆదేశించా రు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ కోసం యుద్ధ ప్రాతిపది కన సన్నాహాలు చేస్తుంది.

**-జూన్ నెలలో మూడు నెలల రేషన్ఒ కేసారి** ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో సామాన్య ప్రజలకు, తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న తెలం గాణ ప్రభుత్వం మే నెలలో ఇవ్వాల్సిన రేషన్ కోటాను ఇచ్చేసింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రతిష్టాత్మకం గా సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన నేపథ్యంలో.. ఇంత పెద్ద మొత్తంలో బియ్యం కోటాను తక్షణమే సర్దుబాటు చేయటం సవాలుగా మారిం ది. సన్నబియ్యం సేకరణ, నిల్వ, పంపిణీ ప్రక్రియకు కొంతసమయం పడుతుంది. ఈ ప్రత్యేక పరిస్థితులను వివరిస్తూ.. కేంద్రానికి రాసిన లేఖలో జూన్ ఆఖరు వరకు గడువు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు.. జూన్లో ఒక నెల కోటా, జూలైలో రెండు నెలల కోటాను సరఫరా చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. లేదంటే జూన్ నెలాఖరులోనే మూడు నెలలకు ఒకేసారి పంపిణీ చేయనున్నట్లు తెలు స్తోంది. ఈ మేరకు సివిల్ సప్లై అధికారు లు సన్నబియ్యాన్ని సమకూర్చుకోవడా నికి, మూడు నెలల రేషన్ ఒకేసారి పంపి ణీ చేయడానికి అవసరమైన కసరత్తులు చేస్తున్నారు.

**మూడునెలల సన్నబియ్యం సేకరణకు కసరత్తు** ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా స్టేజి 1, స్టేజ్ 2గోదాములలో బియ్యం నిల్వలు ఎన్ని ఉన్నాయి అన్న దానిపైన వివరాల ను సేకరిస్తున్నారు. ఆ వివరాల ఆధారం గా జూన్, జూలై, ఆగస్టు నెలలకు పంపిణీ చేయవలసిన సన్నబియ్యం ఇంకా ఎంత అవసరం అవుతాయి అన్నది లెక్క చేస్తు న్నారు. జూన్ 1 నుంచి 30వ తేదీ లోగా ఈ మూడు నెలల రేషన్ పంపిణీని పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టు కుంది. దీనికోసం జిల్లా కలెక్టర్లు, తహ సిల్దార్లు, డీటీఎస్లకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని కమిషనర్ చౌహాన్ పౌరసరఫరాల శాఖ అధికారులకు సూ చించారు. ఇప్పటికే మూడు నెలలకు సరిపడా బియ్యం కేటాయింపులు స్టేజ్-1 గోదాముల నుంచి ఎంఎల్ఎస్ పాయిం ట్లకు చేరే ప్రక్రియ దాదాపు పూర్తయిం దని ఆయన తెలిపారు. -ఒకేసారి పంపిణీతో లాభాలివే.. ఒకే సారి మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ చేయడం ద్వారా రవాణా సమ స్యలతోపాటు.. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకు న్నట్లు సమాచారం. రాష్ట్రంలో సన్న రకాలు ఇస్తుండటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఒకేసారి మూడు నెలలకు సరిపడా బియ్యం పంపిణీ చేయడం ద్వారా రవాణా ఛార్జీల ఖర్చు తగ్గనుండటంతోపాటు. డీలర్లు, హమా లీ కూలీ కలిసొచ్చే అవకాశముంది. ఇందుకు పౌరసరఫరాల శాఖ ఏర్పాట్లు చేసుకొంది. ప్రస్తుతం భారీ మొత్తంలో రవాణా చేసేందుకు వారి వద్ద నున్న వాహనాలతో సాధ్యమేనా అనే ప్రశ్న తలెత్తుతోంది. మరో వైపు స్థలాభావం సమస్య తెరపైకి వస్తోంది. ఈ సమస్యను అధికారులు ఎలా అధిగమిస్తారో చూడాల్సి ఉంది.

**నిల్వ సామర్థ్యంపై ఆందోళన**ఒక్కో దుకాణంలో సుమారు 700 క్వింటాళ్ల బియ్యం నిల్వ చేసే సామర్థం మాత్రమే ఉంది. జిల్లాలో 520రేషన్ దుకాణాలుంటే 2.16.,716 కార్డులున్నా యి. ప్రతినెలా 4,522, 789 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారు. ప్రస్తుతం మూడు నెలల చోటా ఒకేసారి పంపిణీ చేయాల్సి వస్తే.. 13.922,775 మెట్రిక్ టన్నులను సరఫరా చేయాల్సి ఉంటుంది. సన్న బియ్యం పంపిణీ ప్రారంభించే నాటికి జిల్లాలో మూడు నెలల కు సరిపడా 35 వేల మెట్రిక్ టన్నుల నిల్వలు ఉన్నాయని మెదక్ జిల్లా డీఎస్ఓ సురేష్ రెడ్డి పేర్కొ న్నారు..

# సబ్బండ వర్గాల జననేతకు స్వాగతం పలుకుదాం

**- ఈనెల 31న ఛలో వరంగల్ విజయవంతం చేద్దాం - ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పోసాన్ పల్లి రాజు పిలుపు**



గజ్వేల్, మేజర్ న్యూస్ : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డు అందుకొని ఈనెల 31న వరంగల్ కు విచ్చేయుచున్న సందర్భంగా ఘనంగా స్వాగతం పలకడానికి జగదేవపూర్ మండలంలో ఉన్న ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని జగదేవపూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పోసాన్ పల్లి రాజు పిలుపు నిచ్చారు. జగదేవపూర్ మండల కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ.. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి స్థాపించి ఈ 30 సంవత్సరాల కాలంలో మాదిగల వెనుకబాటుతనం పైన అణిచివేత పైన ఎన్నో పోరాటాలు చేసి మాదిగల యొక్క ఆత్మ గౌరవాన్ని దేశం మొత్తం గర్వించే విధంగా ఎన్నో పోరాటాలు చేశారని చెప్పారు. ఎమ్మార్పీఎస్ ఈ 30 ఏళ్ల కాలంలో మాదిగల అభ్యున్నతికే కాకుండా సమాజంలో ఉన్న అన్ని వర్గాల ప్రజల సమస్యల పైన సంక్షేమ పథకాలపై ఎన్నో పోరాటాలు చేసి విజయం సాధించారని చెప్పారు. ఎస్సీ వర్గీకరణ సాధించడం కోసం తన జీవితాన్ని త్యాగం చేశారని అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం సాధించడంలోను, వృద్ధాప్య పింఛన్ పెంచడం, ఉద్యోగుల ప్రమోషన్ లో ఎన్నో మిలిటెంట్ పోరాటాలు చేసి విజయాలు సాధించాలని తెలిపారు. కృష్ణ మాదిగ 30 ఏళ్ల కాలంలో దళితుల పక్షాన సమాజంలో సమస్యల పైన చేసిన పోరాటాల ఫలితమే ఈ పద్మశ్రీ అవార్డు అందుకున్నారని అన్నారు. ఈ పద్మశ్రీ అవార్డు యావత్ దళిత జాతికి దక్కిన గౌరవంగా భావిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ప్రచార కార్యదర్శి పైస స్వామి, గ్యార రతన్ పీర్లపల్లి గ్రామ అధ్యక్షులు ,అభి నర్సిలు పీర్లపల్లి ఉ పాధ్యక్షులు ఎర్ర సాయిలు, లింగంపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలలో... మున్సిపాలిటీ లో బిజెపి గెలుపే లక్ష్యం

**– గజ్వేల్ లో బిజెపి నూతన పట్టణ కమిటీ నియామకం**

**– పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో నడవాలి**

**: గజ్వేల్ బిజెపి పట్టణ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్**



గజ్వేల్, మేజర్ న్యూస్ : గజ్వేల్ పట్టణంలో భారతీయ జనతా పార్టీ నూతన కమిటీని బిజెపి రాష్ట్ర శాఖ, మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు, సిద్దిపేట జిల్లా బిజెపి అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ ఆదేశాల మేరకు గజ్వేల్ పట్టణ కమిటీ ని నియమించినట్లు గజ్వేల్ పట్టణ బిజెపి అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్ యాదవ్ చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేయాలని నియమనిబంధనలు పాటించాలని రాబోయే స్థానిక గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ ఎన్నికలలో మెజార్టీ స్థానాలు గెలిచి మున్సిపల్ పై బిజెపి జెండా ఎగిరే విధంగా ప్రతీ కార్యకర్త క్రమశిక్షణతో పనిచేయాలని కమిటీ సభ్యుల ఉ ద్దేశించి చెప్పారు. గజ్వేల్ లో బిజెపి పట్టణ నూతన కమిటీ సభ్యులు పట్టణ బిజెపి ఉపాధ్యక్షులుగా మైస విజయ్, వడ్డేపల్లి ప్రసాద్, మహిళ నాయకురాలు చిన్నోజి నీరజ, సంగెం కరుణాకర్, పట్టణ ప్రధాన కార్యదర్శిలుగా నాయని సందీప్ కుమార్, మాద్గురి నరసింహ ముదిరాజ్, పట్టణ కార్యదర్శిలుగా కొన్నే రాజశేఖర్ రెడ్డి, తలారి రాజు ముదిరాజ్, చిక్కుడు ప్రసాద్, పంజాల శివకుమార్ గౌడ్, పట్టణ కోశాధికారిగా లింగంపల్లి హరికుమార్, పట్టణ కార్యవర్గ సభ్యులుగా కదుల్లా దేవేందర్, మార్కంటి పోచయ్య, సంగెపు పరుశరాములు, పుర నర్సింలు గౌడ్, పవన్ కుమార్, ధ్దుద్దేడ గణేష్, మఠం ప్రమత్ నాథ్, గొల్లపల్లి కుమార్, 35 మంది సభ్యులుగా కమిటీ ఏర్పాటు చేశారు అని ఈ కమిటీ తక్షణమే అమల్లోకి వస్తుందని గజ్వేల్ పట్టణ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ తెలిపారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**- జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు, జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ దేశబోయిని నర్సింహులు**

**- చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలి - సమాజంలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కోవడానికి ఇవి ఎంతో ఉపయోగం**





గజ్వేల్, మేజర్ న్యూస్ : క్రీడలు శరీర దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు, జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ దేశబోయిని నర్సింలు అన్నారు. గురువారం గజ్వేల్ మండల కొడకండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో జిల్లా యువజన సంక్షేమ మరియు క్రీడల శాఖ సహకారంతో వ్యయమ ఉపాధ్యాయురాలు విశాల ఆధ్వర్యంలో హ్యాండ్ బాల్ లో ఉచిత వేసవి క్రీడా శిబిరంను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్యతో పాటు మానసికొల్లాసం, శారీరక ఎదుగదల ఎంతో అవసరమని ప్రస్తుత సమాజంలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కోవడానికి ఇవి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు. తల్లిదండ్రులు వారిని ప్రోత్సహించాలని సూచించారు. బాలలు గొప్ప ఆశయం ఏర్పకొని సాధన దిశలో ప్రయాణించాలని చెడు అలవాట్లకు లోనుకావద్దని చిన్నచిన్న విషయాలకు క్రుంగిపోయి ఆత్మహత్యలకు పలుపడవద్దన్నారు. హ్యాండ్ బాల్ వేసవి శిబిరంలో మెలకువలు నేర్చుకొని పరిణితి సాధించి జిల్లా, రాష్ట్ర జాతీయ స్థాయిలో మంచిపేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోచ్ విశాల, క్రీడాకారులు విద్యార్థినివిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి



నారాయణ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నగల్ గిద్ద మండల పరిధిలోని శిఖర్ ఖాన గ్రామంలో గురువారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతర%శీ% ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ ఇంత మారుమూల ప్రాంతమైన శిఖర్ ఖాన గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ చేసినందుకు దానికి నాకు ముఖ్య అతిధులుగా ఆహ్వానించినందుకు నాకు ఎంతో ఆనందంగా ఉందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ గారు అందరివాడు వారు అణగారిన వర్గాల నుండి వచ్చినవారు అని వారికి వారి కష్టాలు అన్ని తెలుసని అందుకనే అణగారిన వర్గాల ప్రజల కోసం రాజ్యాగాన్ని రచించారని రిజర్వేషన్లు తెచ్చి ఎంతో మంది జీవితలో వెలుగులు నింపారని ఈ సందర్భంగా వారు అన్నారు అంబేద్కర్ ని స్ఫూర్తిగా తీసుకొని యువకులు ముందుకెళ్లాలని మంచి విద్య ఉపాధి అవకాశాలు పొందాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లండన్ లో బారిష్టర్ చదివారని అ సమయంలో లండన్ కి వెళ్లి చదివినారు అంటే ఆయనకు విద్య పట్ల ఎంత శ్రద్ధ ఉందో మనం అర్థం చేసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు



ముఖ్యంగా మహిళలలు డిగ్రీ పూర్తి అయ్యే వరకు వారికి వివాహాలు చేయొద్దని వారి తల్లి తండ్రులు కూడా ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట వైద్యనాథ్, సంగశెట్టి, మాజీ సర్పంచ్లు గుండె రావు పాటిల్, అనీల్ పాటిల్ మాణిక్యం, న్యాయవాది సంగన్న గణపతి నర్సింగ్, రమేష్, రాజు, సంతు, మరియు జై భీమ్ ఆర్మీ, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# సీడ్స్, ఫర్టిలైజర్ షాప్ లను తనిఖీ చేసిన ఎస్ఐ కరుణాకర్



**- నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుల మందుల అమ్మితే చట్ట ప్రకారం చర్యలు - రైతులు మందులు, విత్తనాలు కొన్నప్పుడు తప్పకుండా బిల్లు రసీదు తీసుకోవాలి**

**- కుల్ల విత్తనాలు, విడి విత్తనాలు కొనుగోలు చేయవద్దు - మండల వ్యవసాయ అధికారి శేషయన**

గజ్వేల్, మేజర్ న్యూస్ : గౌరారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న సీడ్స్, ఫర్టిలైజర్ షాప్ లో తనిఖీలు నిర్వహించిన గౌరారం ఎస్ఐ కరుణాకర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి శేషయన ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ.. పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధ ఐపీఎస్ ఆదేశానుసారం సీడ్స్ అండ్ ఫర్టిలైజర్ షాపులలో తనిఖీల నిర్వహించడం జరిగిందని చెప్పారు. షాప్ లలో స్టాక్ రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్, బిల్ బుక్, తదితర రికార్డ్స్ తనిఖీ చేసి సీడ్స్, ఫర్టిలైజర్ పరిశీలించారు. నకిలీ విత్తనాలు, కాలం చెల్లిన విత్తనాలు, కాలం చెల్లిన పురుగుమందులు, నకిలీ పురుగు మందులు అమ్మే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తరచుగా షాపులను తనిఖీ చేయడం జరుగుతుందని రైతులను మోసం చేయాలని చూసే షాపు యజమానులపై కఠినంగా వ్యవహరిస్తామని, రైతులు కూడా అప్రమత్తంగా ఉండి వ్యవసాయ అధికారులు సూచించిన విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. ఏ షాపులో కొన్న తప్పకుండా బిల్ తీసుకోవాలని చెప్పారు. గ్రామాలలో విడి విత్తనాలు, ఎక్కడైనా నకిలీ విత్తనాలు, నకిలీ పురుగు మందులు కాలం చెల్లిన పురుగుమందులో విత్తనాలు ఎవరైనా అమ్ముతున్నట్లు సమాచారం వస్తే వెంటనే డయల్ 100 లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ సమాచారం అందించాలని సూచించారు. లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 కు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరారం ప్రొబిషనరీ ఎస్ఐ కీర్తిరాజు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అధికారులకు, సిబ్బందికి ప్రోత్సాహకాలు అందజేసిన పోలీస్ కమీషనర్ అనురాధ

**- ప్రజల కోసం అంకిత భావంతో పని చేయాలి - ప్రజలకు ఎల్లవేళలా సేవలు అందించాలి - పోటీ పడి విధులు నిర్వహించాలి**
**- అంకిత భావంతో పని చేసేవారికి గుర్తింపు ఉంటుంది - పని తనాన్ని బట్టి అవార్డ్స్, రివార్డ్స్ ఉంటాయి**
**- బాధ్యతాయుతంగా ప్రజలకు సేవలు అందజేయాలి**

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలలో విధి నిర్వహణలో ప్రతిభ కనపరిచిన పోలీస్ అధికారులకు సిబ్బందికి ప్రోత్సహకాలతో పాటు గౌరారం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న బ్లూ కోల్ట్స్ కానిస్టేబుళ్లు రామకృష్ణ, గౌతమ్, ఇద్దరూ సమయస్ఫూర్తితో వ్యవహరించి ఇద్దరు వ్యక్తులను పట్టుకొని తుపాకీ మరియు రౌండ్స్ రికవరీ కేసులో పోలీస్ కమిషనర్ ప్రత్యేకంగా వారిని అభినందించి అప్రిసియేషన్ సర్టిఫికెట్ మరియు నగదు రివార్డు అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీ స్ కమిషనరేట్ పరిది లో ఫంక్షనల్ వర్టికల్ వారీగా విధి నిర్వహణలో ప్రతిభ కనపరిచిన పోలీస్ అధికారులు సిబ్బందిని అభినందించారు. మరియు ప్రతిభ కనబరిచే సిబ్బందిని అధికారులను గుర్తించి ప్రతి నెల అధికారులను సిబ్బందిని ప్రోత్సహించే విధంగా రివార్డులు, అవార్డులు, ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రజల కోసం అంకితభావంతో విధులు నిర్వహించి ప్రజలకు ఎల్లవేళలా సేవలు అందించడానికి అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఫంక్షనల్ వర్టికల్ వారిగా పోటీపడి విధులు నిర్వహించి రివార్డులు, అవార్డులు పొందాలని సూచించారు. కష్టపడి అంకితభావంతో విధులు నిర్వహించే వారికి డిపార్ట్మెంట్లో కచ్చితంగా గుర్తింపు ఉంటుందని తెలిపారు. రివార్డ్స్ అవార్డ్స్ అందుకోవడానికి అధికారులు పోటీపడి విధులు నిర్వహించాలని సూచించారు. ఏ అధికారి రికమండేషన్ లేకుండా ఆన్లైన్ డాటా నమోదు పరిచిన విధంగా సిసిటిఎన్ఎస్ %డ%





టిఎస్ కాప్ ఆధారంగా వారి యొక్క పనితనాన్ని బట్టి పూర్తి పారదర్శకంగా రివార్డ్స్ అవార్డ్స్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అహర్నిశలు శ్రమిస్తూ ప్రజలకు పూర్తి రక్షణ పూర్తి భద్రత కల్పించుటకు వినూత్నమైన, సంస్థాగతమైన చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి వర్టికల్ వారిగా విధులు విభజించడం వారి పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ప్రజలకు మరింత వేగవంతమైన, నాణ్యమైన సేవలు అందించే ప్రయత్నం చేస్తున్నారు. అంతే కాకుండా వర్తికల్ టీమ్స్ యొక్క పని తీరులో ప్రతిభ కనబర్చిన వారిని గుర్తించి వారిని ప్రోత్సహించుటకు ప్రోత్సాహకాలను అందించడం జరుగుతుందన్నారు. పోలీస్ అధికారులు సిబ్బంది మరింత బాధ్యతాయుతంగా ప్రజలకు సేవలు అందించాలని ఆమె సూచించారు.

**కెపిఐ రివార్డ్స్ అందుకున్న వారి వివరాలు**

ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ (03), స్టేషన్ హౌస్ ఆఫీసర్ (03), రిసెప్షన్ (03), బ్లూ కోల్ట్స్(06), సెక్షన్ ఇంచార్జ్ (02), స్టేషన్ రైటర్ (03), సిడిఓ కోర్టు (03), టెక్ టీమ్ (03), ట్రాఫిక్ వర్టికల్ రియలైజేషన్ (04), షీటీమ్స్ (01), అధికారులు సిబ్బంది (08) మొత్తం (31) మంది. పోలీస్ అధికారులకు సిబ్బందికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసిపి రవీందర్ రెడ్డి, గజ్వేల్ ఏసిపి నర్సింలు, హుస్నాబాద్ ఏసిపి సదానందం, మరియు పోలీస్ వి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఐఐటీలో ఘనంగా అంతర్జాతీయ సాంస్కృతిక వారోత్సవాలు

**: పుంగ్ చోలమ్ నృత్యం, ట్రెడిషనల్ మాస్కుల ప్రదర్శన, సంగీత కచేరితో విద్యార్థులకు మధుర అనుభవం**

కంది మేజర్ న్యూస్....కంది సమీపంలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)లో స్పిక్ మాకే ఆధ్వర్యంలో పదవ అంతర్జాతీయ సాంస్కృతిక వారోత్సవాలు గురువారం ఘనంగా సాగాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా విద్యార్థులు బహుళ భారతీయ సంప్రదాయ కళారూపాలకు ప్రత్యక్ష సాక్షులయ్యారు. కార్యక్రమంలో ముఖ్య ఆకర్షణగా నిలిచింది పుంగ్ చోలమ్ నృత్య ప్రదర్శన. మణిపూర్‌కు చెందిన ప్రముఖ నర్తకుడు రోమేంద్ర సింగ్ నేతృత్వంలోని బృందం ఈ అద్భుతమైన ప్రదర్శనను సాగించింది. శిల్పమైన వేషధారణ, సాలిడ్ డ్రమింగ్, శరీర కదలికల సమన్వయం ప్రేక్షకులను కట్టిపడేసింది. గంటపాటు జరిగిన ఈ నృత్యంలో విద్యార్థులు చప్పట్లు కొడుతూ ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. ప్రదర్శన అనంతరం ఐఐటీ డైరెక్టర్ మూర్తి కళాకారులను ఘనంగా సన్మానించారు.ఇక మరోవైపు, అస్సాం రాష్ట్రానికి చెందిన పద్మశ్రీ అవార్డు గ్రహీత హేమచంద్ర గోస్వామి, ట్రెడిషనల్ మాస్కుల తయారీపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మాస్కుల పూర్వాపరాలు, తయారీలో ఉపయోగించే పదార్థాలు, రూపకల్పన విధానాలపై విద్యార్థులకు ప్రత్యక్షంగా చూపించి వివరించారు. విద్యార్థులు ఆసక్తిగా ఈ శిక్షణలో పాల్గొన్నారు.ఇందుకు తోడు, సాయంత్రం జరిగిన సంగీత కచేరి కార్యక్రమం అందరినీ మంత్రముగ్ధులను చేసింది. పద్మ విభూషణ్ అవార్డు గ్రహీత ప్రహ్లాద్ సింగ్ టిపానియా నేతృత్వంలో "కబీర్ గాయ్" బృందం ప్రదర్శన జరిగింది. కబీర్ భజనలతో సాగిన ఈ సంగీత విహారం, సంప్రదాయ సాహిత్యం మరియు సంగీత మాధుర్యాన్ని వినిపించింది. ఆయన



గానం జరుగుతున్నంతసేపు విద్యార్థులు మరియు సిబ్బంది శ్రద్ధగా ఆస్వాదించారు. ప్రదర్శన అనంతరం ప్రహ్లాద్ సింగ్‌ను ఐఐటీ డైరెక్టర్ మూర్తి ప్రత్యేకంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఐఐటీ అధికారులు మాట్లాడుతూ, "సాంస్కృతిక వారోత్సవాల ద్వారా విద్యార్థుల్లో భారతీయ సంప్రదాయాలపై అవగాహన పెరుగుతోంది. ఇది వారికి ఒక కొత్త దృక్కోణాన్ని అందిస్తుంది," అన్నారు.

ఐఐటీలో ఇలా మూడింటిలో మూడూ కళారూపాలు విద్యార్థులకు ఓ స్ఫూర్తిదాయక అనుభవంగా నిలిచాయి. శ్రద్ధ, వినోదం, మరియు విద్యతో నిండిన ఈ సాంస్కృతిక ఉత్సవం వారి జ్ఞాపకాల్లో చిరకాలం నిలిచేలా చేసింది.

# తెలంగాణ ఉద్యమ కారులకు 250 గజాల స్థలం కేటాయించాలి

**: టీజెఏసీ నాయకుల డిమాండ్ -ఎన్నికల హామీ నెరవేర్చని కాంగ్రెస్‌పై మండిపాటు**

సంగారెడ్డి, మేజర్ న్యూస్...తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమ కారులకు ఇంటి స్థలాలు, పింఛన్ వంటి హక్కుల కల్పనపై ప్రభుత్వం ఇప్పటికీ నీరసంగా వ్యవహరిస్తోందని టీజెఏసీ నాయకులు మండిపడ్డారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ఐబీ సమీపంలో ఉన్న తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం వద్ద బుధవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు.ఈ సందర్భంగా టీజెఏసీ కో-చైర్మన్ కుమ్మరి సాయిలు మాట్లాడుతూ, "తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంలో ప్రతి వర్గానికి చెందిన ఉద్యమ కారులు పాలు పంచుకున్నారు. కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల సమయంలో ఉద్యమ కారులకు 250 గజాల స్థలం, పింఛన్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చింది. కానీ పార్టీ అధికారంలోకి వచ్చి 16 నెలలు గడిచినా ఈ హామీ నెరవేర్చలేదు," అని ఆగ్రహం వ్యక్తం చేశారు.టీజెఏసీ కోఆర్డినేటర్ శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ, "తెలంగాణ ఉద్యమానికి పునాది వేసిన ప్రొఫెసర్ కోదండరాం సార్ పిలుపుతో వేలాది మంది ఉద్యమ కారులు కాంగ్రెస్‌ను గెలిపించేందుకు కృషి చేశారు. ఇప్పుడు వారి హక్కులను బేరంగా మార్చటం అన్యాయం. ప్రభుత్వానికి మా హక్కులను గుర్తు చేసేందుకు మేము మళ్లీ రోడ్డెక్కుతాం," అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జి. మల్లయ్య, త్రివిక్రమ్ రావు, బందేన్న గౌడ్, గొల్లరాజా రామ్, డి. పాండు తదితర టీజెఎస్ నాయకులు పాల్గొన్నారు. వారు ప్రభుత్వం వెంటనే స్పష్టమైన నిర్ణయం తీసుకుని ఉద్యమ కారులకు హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రతిబంధకాలపై పోరాటానికి సిద్ధం టీజెఏసీ నేతలు హెచ్చరిస్తూ, ప్రభుత్వం నిశ్చలంగా ఉంటే మళ్లీ ఉద్యమమే శరణ్యమవుతుందని, ఉద్యమ కారుల సమ్మేళనంతో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలను ప్రారంభిస్తామని స్పష్టం



చేశారు. "ఈ పోరాటం రాజకీయమేం కాదు, ఇది హక్కుల కోసం%ొ% తెలంగాణ త్యాగాల గుర్తింపుకోసం", అని వారు వ్యాఖ్యానించారు.

# ఉపాధి హామీ పథకం ద్వారా వచ్చే సబ్సిడీ ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి : మెదక్ డిఆర్ డి ఓ పీడీ శ్రీనివాస్ రావు



చిన్న శంకరంపేట మేజర్ న్యూస్ : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా వ్యవసాయ అనుబంధ రంగాలకు వర్తించే సబ్సిడీ నిధులను రైతులు సద్వినియోగం చేసుకోవడానికి ఉపాధి హామీ శాఖ క్షేత్ర స్థాయి అధికారులు సిబ్బంది మరియు పంచాయితీ కార్యదర్శులు రైతుల కు అవసరమైన అవగాహన కల్పించాలని ఆదేశించారు గురువారం ఆయన చిన్న శంకరంపేట మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఎంపిడిఓ దామోదర్ ఏపీ ఓ రాజ్ కుమార్ ఎంపీవో గిరిజా రాణి తో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద సబ్సిడీ నిధులు ద్వారా రైతుల కు బర్రెల షెడ్లు గొర్రెల షెడ్లు పాం పండ్ నిర్మాణాలు చేపట్టడం మరియు పండ్ల తోటల కు సంబందించిన రాయితీలు ఇవ్వడం ప్రతి ఇంటికి నీటి ఇంకుడు గుంతలు వ్యక్తి గత మరుగు దొడ్లు నిర్మించడం లాంటి పనులు చేపట్టు టకు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు లబ్ధిదారులకు అందుబాటు లో ఉండి సహకారం అందించాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు సిబ్బంది మరియు మండలం లోని పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# తరగతి గదుల సమస్య లేకుండా చూసుకోవాలి : జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్



సిద్ధిపేట ప్రతినిధి,మేజర్న్యూస్ : వేసవి సెలవులు ముగించుకొని పాఠశాలలు తిరిగి తెరుచుకునేప్పటికి తరగతి గదులను శుభ్రంగా ఎటువంటి సమస్యలు లేకుండా చూడాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ అన్నారు.

గురువారం రోజున ఐడి ఓసి లోని ఎసిఎల్బి చాంబర్ లో ప్రభుత్వ బిసి, ఎస్సి, ఎస్టి, మైనారిటీ మరియు జూనియర్ కళాశాల లోని ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, యూనిఫాం లను ఆలస్యం కాకుండా విద్యార్థులకు అందించేలా చూడాలని, అల్పాహారం, భోజనం ప్రభుత్వం నిర్ణయించిన నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ అందించాలని, స్వయం సహాయ సంఘాలను తీసుకునేలా ప్రయత్నం చేస్తానని పేర్కొన్నారు. పునఃప్రారంభం నాటికి ఎక్కడ విద్యుత్, ఇతర రిపేర్లు లేకుండా చూసుకోవాలని అదనంగా అవసరమైన వాటి నివేదిక అందిం చాలన్నారు. అన్ని ప్రభుత్వ రెసిడె న్షియల్ విద్యా లయాల్లో హర్వెస్టింగ్ పిట్, బోర్ వెల్ రీఛార్జ్, రెయిన్ వాటర్ రీఛార్జ్ ల ఏర్పాటుకు ప్రతిపాద నలు పంపించాలని ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డిబిసిడిఓ నాగరాజమ్మ, డీఈఓ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సి, ఎస్టి, బిసి మరియు మైనారిటీ విద్యాల యాల మరి యు సంబందిత శాఖల అధికారులు, పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
30 మే 2025

# మాట తప్పని నైజాం, మడమ తిప్పని పాదం హరీశన్న: ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పండుగ వాతావరణంలో మాజీ మంత్రి హరీష్ రావు పాటల సీడీ ఆవిష్కరణ. వచ్చే నేల 03 తేదీన మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు జన్మదినం సందర్భంగా కోహీర్ పిఏసిఎస్ చైర్మన్ స్రవంతీ అరవింద్ రెడ్డి ఆధ్వర్యంలో రూపొందించిన పాటల సీడీని సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చింత ప్రభాకర్ మాట్లాడుతూ మాట తప్పని నైజాం మడమ తిప్పని వ్యక్తం హరీష్ రావు, ఏ శాఖ ఇచ్చిన సమర్థవంతంగా తనదైన ముద్ర వేసుకుంటారు. హరీష్ రావు కాళేశ్వరం ప్రాజెక్టు పనులు అప్పజెప్పితే శక్తి వంచన లేకుండా అప్పటి గవర్నర్ చేత కాళేశ్వర్ రావు అనే పేరు సంపాదించిన ఘనత హరీష్ రావు కి దక్కుతుందన్నారు. నాయకులకు గాని, ప్రజలకు గాని ఎలాంటి సమస్య ఉన్న నేను ఉన్న అంటూ భరోసా కల్పించి గుండెకు హత్తుకునే నాయకుడు హరీష్ రావు అన్నారు. ఎమ్మెల్యే మాణిక్ మాట్లాడుతూ హరీష్ రావు, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, ప్రజాల గుండెలో నిలిచే నాయకుడు హరీష్ రావు అని అన్నారు. పిలిస్తే పలికే నాయకుడు హరీష్ రావు, హరీష్ రావు అంటే కొండంత అండ...హరీష్ రావు కు సంబందించిన పాటల సీడీ ఆవిష్కరణ లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తాం. పాటల సీడీ ఆవిష్కరణకు కృషి చేసిన స్రవంతి అరవింద్ రెడ్డి కి అభినందలు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి, మాజీ టీఎన్జిఓఎస్ అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, శివరాజ్ పాటిల్ , చింత గోపాల్ , మందుల వరలక్ష్మి, ఆర్ వెంకటేశ్వర్లు, నర్సింలు, మాజీ కౌన్సిలర్లు, జహీరాబాద్ నియోజకవర్గ వివిధ మండల పార్టీ అధ్యక్షులు నారాయణ, వెంకటేశం, సంజీవ రెడ్డి నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు జిలుగ విత్తనాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి





నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని సిర్గాపూర్ మండల పరిధిలోని బొక్కస్ గావ్ గ్రామంలోని పిఏసిఎస్ సొసైటీ ద్వారా రైతులకు నాణ్యమైన జిలుగ విత్తనాలను రైతులకు అందించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయాలని అధికారులకు సూచించారు అలాగే ఫెర్టిలైజర్ దుకాణా దారులు కూడా రైతులకు నాణ్యమైన విత్తనాలను అమ్మాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట మనీష్ పాటిల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, యాదవ రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు, మోహన్ రెడ్డి, వెంకట్ రామ్ రెడ్డి సొసైటీ ఛైర్మెన్, జైరాజ్, కృష్ణ, శ్యామ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని సిర్గాపూర్ మండల పరిధిలోని ఖాజాపూర్, పోచపూరు, గోసాయి పల్లి,నల్లవాగు, గ్రామంలో గురువారం తెలంగాణ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చాలనే ఉద్దేశంతో గూడు లేని వారి గోస తీర్చుదానికి రాత్రి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని ఉద్దేశంలో భాగంగా బుధవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి ప్రతి ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని పేదవాడి కళ్ళల్లో చిరునవ్వు చూడాలని కాస్త ఇబ్బందులు ఎదురైనా ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చే దిశగా అడుగులు





వేస్తున్నామని వారు అన్నారు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తమ ప్రభుత్వం ముందుకు పోతుందని ఎమ్మెల్యే అన్నారు.


→గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పుల వలన ఆర్థిక అవరోధాలు ఉన్న ప్రతి ఇంట సౌభాగ్యాన్ని నింపాలనే మహా సంకల్పంతో రూపొందించిన అభయ హస్త మహనీయులన్నీ తూచా తప్పకుండా అమలు చేసే ప్రయత్నం చేస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు ప్రతీ కార్యకర్త నాయకుడు ఒక సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సమర్థవంతంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నప్పుడు మాకు ఇందిరమ్మ ఇల్లు వచ్చినవని మళ్లీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాతనే పేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందిస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని లబ్ధిదారులు ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట హౌసింగ్ డిప్యూటీ సతీష్ తివారి, హౌసింగ్ ఏఈ అంకుష్ మరియు ఎంపీడీవో మల్సూర్ నాయక్ పంచాయతీ కార్యదర్శులు, మనీష్ పాటిల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, యాదవ్ రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు, రాజేందర్ పాటిల్ వందర్నాథ్ పాటిల్ మాజీ మాట్,పండరి మాజీ ఉప సర్పంచ్,రామ్ కిషన్,కిషన్ నాయక్, లక్ష్మణ్ నాయక్,రమేష్, వీర చారి, కృష్ణ మూర్తి, లక్ష్మయ్య, నరేందర్, భారత్ నాయక్,రాజు, ఉప్పరి విఠల్ సునీల్, శ్యామ్ ముదిరాజ్, తరుణ్ ముదిరాజ్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, గ్రామ పెద్దలు ప్రజలు, మహిళలు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సంగారెడ్డిలో ఐటీ ఉద్యోగిని గాయత్రి ఆత్మహత్య

సంగారెడ్డి మేజర్ న్యూస్....ఆర్థిక భారంతో పాటు మానసిక ఒత్తిడికి లోనై ఓ సాఫ్ట్వేర్ ఉద్యోగిని బలవన్మరణానికి పాల్పడిన విషాద ఘటన సంగారెడ్డి పట్టణంలో చోటుచేసుకుంది. కుటుంబ బాధ్యతలు, తల్లికి ఉన్న అనారోగ్యం, ఉద్యోగపరమైన ఒత్తిడి ఆమెను తట్టలేని స్థితికి నెట్టింది.సంగారెడ్డి పట్టణంలోని మంజీరా నగర్కు చెందిన గాయత్రి (30) వృత్తిరీత్యా ఓ ప్రైవేట్ కంపెనీలో సాఫ్ట్వేర్ ఉద్యోగిగా పని చేస్తోంది. తల్లి అనారోగ్యంతో గత కొంతకాలంగా కుటుంబం ఆర్థికంగా నష్టపోయిందని సమాచారం. దీనికితోడు ఉద్యోగపరమైన ఒత్తిడి ఆమెపై తీవ్రంగా ప్రభావం చూపినట్లు పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది.ఈ నెల 27వ తేదీ రాత్రి గాయత్రి తన గదిలోకి వెళ్లిన తర్వాత తలుపులు మూసుకుంది. అపస్మారక స్థితిలో గదిలోకి వెళ్లిన కుటుంబ సభ్యులు ఆమెను ఫ్యాన్కు ఉరివేసుకొని ఉలిక్కిపడే స్థితిలో కనుగొన్నారు.ప్రమాదాన్ని గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే పోలీసులకు సమాచారం అందించగా, సంఘటనా స్థలానికి చేరుకున్న సంగారెడ్డి టౌన్ సీఐ రమేశ్ ఘటనాస్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసినట్టు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు.ఆత్మహత్యల వెనుక అసలైన కారణాలపై చర్చ అవసరంగత కొంతకాలంగా ఆర్థిక సమస్యలు, మానసిక ఒత్తిడితో యువత ఆత్మహత్యలు చేసుకుంటున్న ఘటనలు పెరిగిపోతుండటం ఆందోళన కలిగిస్తోంది. మానసిక ఆరోగ్యం, ఉద్యోగ ఒత్తిడి, కుటుంబ భాద్యతల మధ్య సంతులనం కల్పించేందుకు ప్రభుత్వ, సంస్థా స్థాయిలో మద్దతు వ్యవస్థలు అత్యంత అవసరమన్నదే నిపుణుల అభిప్రాయం.

# వైద్యం వికటించి మహిళ మృతి






సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : పట్టణంలోని ఓ ప్రైవేటు హాస్పిటల్లో వైద్యం వికటించి మహిళ మృతి చెందిన సంఘటన గురువారం నాడు సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో చోటు చేసుకుంది. మృతురాలు కుటింభికులు తెలిపిన వివరాల ప్రకారం మునిపల్లి మండలం కవ్వంపల్లి గ్రామానికి చెందిన అన్నపూర్ణ (45) అనారోగ్యంతో రెండు రోజులు క్రిందట పట్టణంలోని ఎస్ఎన్ హాస్పిటల్లో అడ్మిట్ అయ్యిందన్నారు. గురువారం ఆమె ఆరోగ్యం సీరియస్గా ఉందని మెరుగైన చికిత్సకోసం హైదరాబాద్లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్కు తీసుకెళ్లమని డాక్టర్లు చెప్పారన్నారు. అప్పటికే అన్నపూర్ణ మృతి చెందిదని కుటింభికులు తెలిపారు. డాక్టర్ల నిర్లక్షం వల్లే మహిళ మృతి చెందిందని కుటింభికులు ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో హాస్పిటల్ ముందు మృతురాలి బంధువులు ఆందోళన దిగారు. ఎస్ఎన్ హాస్పిటల్పై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.